నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

బుధవారం 26 మార్చి 2025 పేజీలు 8

గుంటూరు పల్నాడు




## అంగన్‌వాడీలపై అవినీతి మరకలు..!

- మెమోలతోనైన... అధికారులు తీరు మారేనా?
- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏం జరుగుతోంది
- అవకతవకలకు పాల్పడ్డ అంగన్‌వాడీలపై చర్యలేవీ
- మీన వేషాలు లెక్కిస్తున్న అధికారులు

INTEGRATED CHILD DEVELOPMENT SCHEME

**సత్తెనపల్లి మేజర్ న్యూస్**

పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలు అవుకతవకలకు అడ్డగా మారాయి. ఈనెల 18వ తారీకు అంగనవాడి కేంద్రాలో తనిఖీలు చేపట్టిన పల్నాడు జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి. మూడు కేంద్రాల్లో అవకతవకలు గుర్తించారు. ఆ కేంద్రాల్లో అధిక సంఖ్యలో నిత్యవస రాల నిల్వ, రికార్డులు సక్రమంగా లేని పరిస్థితి. పసిపిల్లలకు అందాల్సిన పౌష్టికాహారాన్ని మింగుతున్న కొంతమంది అంగన్ వాడీలు. అంగన్వాడి కేంద్రాల పరిస్థితిని చూసి స్థానిక సిడిపిఓ ఏపి డిపిఓ సూపర్వైజర్ కు మెమొలు జారీచేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్. అంగన్వాడీలు వద్ద నుండి వసూళ్లకు పాల్పడుతున్న స్థానిక అధికారులు. బిల్లులు మంజూరు కావాలంటే ఐదు నుంచి పది శాతం పర్సంటేజ్ గా ఇవ్వాలని డిమాండ్. పర్సంటేజ్ వసూళ్లకు ఏకంగా షీట్ ఒక షీట్ తయారు చేసి మరి అంగన్వాడీల వద్ద నుండి పర్సంటేజీ దండుకుంటున్న వైనం. మాముళ్ళ తతంగం సెక్టార్ లీడర్లు ద్వారా నడిపిస్తున్నారని వస్తున్న ఆరోపణలు. అంగన్వాడి కేంద్రాల్లో అవకతవకలు జరిగాయింటు స్థానిక అధికారులకు జిల్లాస్థాయి అధికారులు మెమోలు ఇస్తుంటే, మరోవైపు అంగన్వాడీలు అధికారులు వేధిస్తున్నారంటు ఆరోపణలు చేస్తున్నారు. ఏది ఏమైనా పట్టణంలో ఉన్న 43 అంగన్వాడి కేంద్రాల్లో దర్యాప్తు జరిపి అవకతవకలకు అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలంటున్నారు స్థానికులు. పసిపిల్లలకు అందాల్సిన కోడిగుడ్లు, పప్పు పాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోని, వాస్తవాలు వెలుగులోకి తేవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## మంగళగిరికి మణిహారం

- పార్లమెంటుకు క్యూ కడుతున్న వరుస వంతెనలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ. 1263.79 కోట్లను సేకరించిన పెమ్మసాని
- నంబూరు - మంగళగిరి వద్ద ఆర్ఓబి మంజూరు
- 4 వరుసల ఆర్వోబికి రూ. 129.18 కోట్ల కేటాయింపు
- ఖర్చులను పూర్తిగా భరించనున్న కేంద్ర ప్రభుత్వం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

"భారతదేశాన్ని గుంటూరు వైపు తలతిప్పి చూసేలా చేస్తా.. దేశంలో నా గుంటూరు పార్లమెంటును నెంబర్ వన్‌గా మారుస్తా." అని చెప్పిన పెమ్మసాని మాట అక్షర సత్యంగా నిలుస్తోంది. ఒక్కోనెల ఒక్కో నూతన ఆర్ఓబితో, రహదారులతో పెమ్మసాని గారు గుంటూరు పార్లమెంటులో నిధుల వర్షం కురిపిస్తున్నారు. 9 నెలల కాలంలో వరుసగా ఐదో ఆర్వోబీని మంజూరు చేయించిన పెమ్మసాని గుంటూరు పాలిట అపర భగీరథునిగా కీర్తి గడిస్తున్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనలను కేంద్ర స్థాయిలో పెమ్మసాని పరుగులు పెట్టిస్తున్నారు. ఫలితంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ నెంబర్ - 14 ను రూ.129.18 కోట్ల నిధులతో నాలుగు వరుసల ఆర్ఓబి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ స్థాయి రాజధాని రూపుదిద్దుకోనున్న మిగతా 3వ పేజీలో

## నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం కసరత్తు..!



**నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెదేపాదినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ఇప్పటికే రెండు జాబితాలు విడుదల చేసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కష్టపడ్డ పలువురు నేతలకు పదవులు కట్టబెట్టారు. ఇదిలా ఉండగా ఈసారి ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న పలు ప్రముఖ దేవాలయాల పాలకవర్గాలను నియమించేందుకు తెదేపా అధిష్టాన వర్గం కృషి చేస్తోంది. ఈ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఇప్పటికే నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నా నేతల జాబితాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. అయితే ఈసారి తమకు ఎక్కువ పదవులు కేటాయించాలని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బిజెపి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో చంద్రబాబు నాయుడు ఆచితూచి అడుగులేస్తున్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అందజేసిన జాబితాను వడపోసి, పార్టీ అభ్యున్నతికి, కష్ట కాలంలో ఎదురొడ్డి పోరాడిన నాయకులకు పదవులు కట్టబెట్టాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే పలువురు ఆశావహులు నామినేటెడ్ పోస్టులు తమ పేరును పరిశీలించాలని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలకు సిఫార్సులు చేశారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా విజయానికి కష్టపడి పనిచేసిన నాయకుల పేర్లను ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబు కు అందజేసినట్లు తెలుస్తోంది.**

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఉగాదికి మూడో జాబితా ప్రకటన..!
- దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి
- సిద్ధమౌతున్న 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా
- చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు
- ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు

రాష్ట్రంలో పలు ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసింది. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్తాయి నివేదిక చేరింది. తెలుగుదేశంతో పాటు బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చేరినట్టు సమాచారం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 5 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ తో పాటు సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పాటు ఈ ఏడాది నుంచి పెండింగ్లో ఉన్న పలు మార్కెట్ యార్డ్ పదవులకు కూడా చైర్మన్, పాలకవర్గ సభ్యులను నియమించేందుకు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన అభ్యర్థులను ప్రకటించే విషయంలో ఒకటికి రెండుసార్లు సీఎం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తెదేపా నాయకులు మాత్రం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఈ కాలయాపన ఎందుకు? ఈ నాన్చుడి ధరణి అవసరమా అని ప్రశ్నిస్తున్నారు. పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తే ఇప్పటికీ వారి కాలం కూడా సగం పూర్తయి ఉండేదని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా మిగతా 3వ పేజీలో

## ఏ ఎన్ యు దూరవిద్య ఎంబీఏ ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

**ఈనెల 31 తేదీలోగా ప్రవేశాలకు పొందాలి**



**ఏఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 23వ,తేదీన నిర్వహించిన ఎంబీఏ, ఎంసీఏ పరీక్ష ఫలితాలను వర్సిటీ ఇన్చార్జ్ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు మంగళవారం విడుదల చేశారు. 2025 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశాలు పొందేందుకు ఈనెల 31 తేదీని తుది గడువుగా నిర్ణయించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ర్యాంక్ పొందిన వారితోపాటు ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లను పొందవచ్చు అని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ లు తెలిపారు. ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాలు, ర్యాంక్ కార్డులను వర్సిటీ వెబ్సైట్ నుండి పొందవచ్చు అన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో వర్సిటీ ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణవేణి, సూపరిడెంట్లు జవ్వాజి శ్రీనివాసరావు, నేలపాటి నాగేశ్వరరావు, వర్సిటీ సిబ్బంది రాధాకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకాని శివాలయములో హుండీల లెక్కింపు పూర్తి

**109 రోజులు కానుకల హుండీ ద్వారా ఆదాయం రూ.58,03,497/-**
**అన్నదానం హుండీ ద్వారా రూ.2,89,270/-**



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం పెదకాకానిలో మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉన్న కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా కాజ గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి పుణ్యాల వెంకటరెడ్డి హాజరైనారని తెలిపారు. మంగళవారము ఉ. గం.9 ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4 వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 109 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.58,03,497/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.2,89,270/-లు, బంగారము 0.054.300 మి.గ్రా, వెండి 0.438.000 గ్రాములు, విదేశీ కరెన్సీ ఆస్ట్రేలియా 20 డాలర్లు, యు.యస్.ఎ. 139 డాలర్లు, ఇంగ్లాండు 10 పౌండ్లు, నేపాల్ రూ.130, ఇండోనేషియా రూ.5000 ఆదాయము వచ్చినదని తెలిపారు. హుండీ లెక్కింపు నందు కార్యాలయ సిబ్బంది, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పెదకాకానిశాఖ మేనేజరు సువర్ణరాజు, సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించారు.


## విద్యార్థినీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు



**ఏఎన్యు / పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏలియేషన్ ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ సివిల్,మెకానికల్ విభాగపు విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఆన్లైన్ టెక్నికల్ టెస్ట్ -1,ఆన్లైన్ టెక్నికల్ టెస్ట్- 2 జరిగింది .అదేవిధంగా ఇందులోఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ టెక్నికల్ ఇంటర్వ్యూ జరిగిందని,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్ధయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. గోపికృష్ణ, డాక్టర్ డి. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో అర్హులైన అందరికీ ఉచిత ఇళ్లు నిర్మిస్తాం

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
ఉచిత ఇళ్ల పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన జారీ చేశారు. మంగళవారం రెవెన్యూ సమస్యలపై కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఐదేళ్లల్లో అర్హులైన అందరికీ ఉచిత ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల భూమి ఇస్తామని మరోసారి తెలియజేశారు. ఇప్పటికే స్థలాలు పొందిన వారు కోరిన విధంగా ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కు 10 సూత్రాల ఆధారంగా పని చేయాలన్నారు. రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామాల వారీగా పక్కాగా ప్లాన్ తో అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. గ్రామాల్లో, మండలాల్లో వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి పరిశ్రమలు నెలకొల్పే విధంగా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని అన్నారు.

# విడదల రజనీకి ఎంపీ లావు దిమ్మదిరిగే కౌంటర్..!



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీలో పల్నాడు రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ మాజీ మంత్రి విడదల రజనిపై తాజాగా ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఆమె కూటమి ప్రభుత్వాన్ని, అందులోనూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల్ని టార్గెట్ చేస్తూ నిన్న చేసిన ఫోన్ ట్యాపింగ్ విమర్శలు సంచలనంగా మారాయి. దీంతో విడదల రజనికి లావు ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. మీరే మొదలుపెట్టారు.. ఇప్పుడు మేము ముందుకి తీసుకెళ్తామంటూ ఆమెకు వార్నింగ్ ఇచ్చారు. విడదల రజనీ వేధింపులు ఎదుర్కొన్న స్టోన్ క్రషర్స్ సంస్థ కేసు పెడితే తనపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారంటూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. ఏసీబీ నమోదు చేసిన కేసులో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు ఇతర అధికారుల వాంగ్మూలాలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాగే తానేదో కాల్ డేటా తీసుకున్నానని ఆరోపించారని, తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మా వాళ్ళకు ఒక న్యాయం, బయటి వారికి ఒక న్యాయం ఉండదని లావు గుర్తుచేశారు. ఫోన్ డేటా, భూములపై విడదల రజనీ చేసిన ఆరోపణలపై స్పందిస్తూ , 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఏపీలో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, అయినా తాము మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదన్నారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని ఎక్కువ రేటు చెల్లించి మరీ భూమి తీసుకున్నట్లు తెలిపారు. వేలానికి, కేటాయింపుకు మధ్య చాలా తేడా ఉందని రజనీకి గుర్తుచేశారు. ఇదంతా రజనీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారంటూ విడదల రజనీకి లావు కృష్ణదేవరాయులు సూచించారు. విడదల రజిని మాదిరిగా తాను అబద్దాలు చెప్పలేనన్నారు. ఐపీఎస్ జాషువా సర్వీసు 2040 వరకు ఉందని, జాషువా స్టేట్మెంట్లో లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్స్‌కు, తనకు ఎలాంటి బంధుత్వం లేదని చెప్పాలని లావు తెలిపారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు సాక్షి రిపోర్టర్ మాధవరెడ్డిని రజనీయే తీసుకువెళ్లారని ఐపీఎస్ జాషువాను బెదిరించి ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో జాషువా ఈ అంశాన్ని మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు భారీగా ఫైన్ వేశారని గుర్తుచేశారు. రజనీ రెడ్ బుక్ రాజ్యాంగం విమర్శల్ని లావు కొట్టిపారేశారు.

# దాచేపల్లిలో రెవెన్యూ శాఖ కీలక భూమిక

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. భూ అక్రమాలను అరికట్టే క్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. ప్రజల హక్కులను కాపాడే లక్ష్యంతో పారదర్శకంగా భూ రికార్డులను నిర్వహిస్తూ, భూకబ్జాలను అరికట్టేందుకు సమర్థమైన చర్యలు తీసుకుంటున్నారు.గత రెండు నెలల నుంచి దాచేపల్లికి రెగ్యులర్ ఎంఆర్ఓ లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎమ్మార్వో కుటుంబరావును నియమించారు. ఎమ్మార్వో ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ, గ్రామాలనుంచి వచ్చిన రైతులకు, నాయకులుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లల క్యాస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్లు త్వరగా అందిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేయడంలో దాచేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు వేసవికాలం కావడంతో ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు .






**ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ శాఖ కృషి**

భూ రికార్డుల నిర్వహణను మరింత సమర్థంగా చేసేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ, భూమి వివరాలను డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువచ్చారు.

**రెవెన్యూ అధికారుల ప్రధాన చర్యలు**

- భూకబ్జాల నివారణ: అక్రమ భూకబ్జాలను గుర్తించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం.
- పారదర్శక భూ పరిపాలన: భూ రికార్డులను స్పష్టంగా ఉంచి, రైతులకు, భూమి యజమానులకు సరైన సమాచారం అందించడం.
- ప్రజా సహకారం: భూసంబంధిత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, వారితో సమన్వయం చేసుకోవడం.

**నిబంధనల అమలు:** భూమి లావాదేవీలలో అర్హులైన వారికి మాత్రమే అధికారం కల్పించి, అక్రమ రిజిస్ట్రేషన్లను అడ్డుకోవడం.

**దాచేపల్లిలో రెవెన్యూ అధికారుల విశ్వసనీయ సేవలు**

దాచేపల్లి రెవెన్యూ అధికారులు తమ సేవల ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు. అధికారుల సమర్థత, విధేయత, పారదర్శకత ప్రజలకు ఉపయోగపడేలా మారుతోంది. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, రెవెన్యూ శాఖ తీసుకుంటున్న ముందడుగు భూకబ్జాలను అరికట్టడంలో, భూమి యజమానుల హక్కులను రక్షించడంలో సహాయపడుతోంది.

**ప్రజల భాగస్వామ్యం – భూ పరిరక్షణలో కీలకం**

భూమిని పరిరక్షించడం ప్రభుత్వం, అధికారుల బాధ్యత మాత్రమే కాదుబీ ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలి. అక్రమ భూకబ్జాలపై సమాచారం అందించి, చట్టపరమైన చర్యలకు తోడ్పడితే, భూ వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు. దాచేపల్లిలో రెవెన్యూ శాఖ తీసుకుంటున్న చర్యలు భూ పరిపాలనను మరింత సమర్థంగా, పారదర్శకంగా మార్చే దిశగా దోహదపడతాయి. భవిష్యత్తులో ఈ విధానాలు ఇంకా మెరుగవ్వడానికి ప్రజలు, అధికారులు కలిసి పనిచేయాలి.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో స్థానిక షాదీఖానా నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని రంజాన్ పండుగ సమీపిస్తున్నా సందర్భంగా షాదీఖానా పరిసర ప్రాంతంలో చెత్తను ఊడిచారు పండుగ రోజు నమాజ్ చేసుకొనుటకు ముస్లిం సోదరులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని షాదీఖానా కమిటీ సభ్యులకు సూచించారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు.



# కలెక్టరేట్లో కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం

## పలు సూచనలు చేసిన జేసీ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంగళవారం కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధ్యక్షతన జిల్లా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, సంవత్సర వేడుకల కోసం లక్ష్యాలు, సమయపాలనతో కూడిన జిల్లా స్థాయి ప్రణాళికలు, వార్షిక కార్యాచరణతో కూడిన నెల వారి క్యాలెండర్ ను కమిటీ ఆమోదించడం జరిగింది. జిల్లాలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల వివరాలతో పాటు క్రొత్తగా కొమ్మిటీ సభ్యుల వివరాల కంప్యూటరైజేషన్ ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వెంటనే పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ మాసంలో యాక్షన్ ప్లాన్ లో చేయవలసిన యాక్టివిటీస్ కు సంబంధించి ఏప్రిల్ 7 వ తేదిన వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మహిళలకు హెల్త్ క్యాంప్ నిర్వహించడానికి డియం అండ్ హెచ్ఓ తో , అలాగే జిల్లా స్థాయి సెమినార్ ను జిల్లా సమైక్యల ద్వారా నిర్వహించడానికి పీడీ డిఆర్డీఏ తో కో ఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోడౌన్లకు ప్రపంచంలోనే అతి పెద్ద ధాన్యం నిల్వ ప్రణాళికా ప్రాజెక్టు క్రింద ఏమైనా కవర్ చేయడానికి అవకాశం వున్నదో లేదో చూడాలని జిల్లా సహకార సంస్థ అధికారికి సూచించారు. జిల్లాలో పీఏసీలు నాబార్డు రుణం ద్వారా అందించిన ఆర్థిక సహాయంతో నిర్మించిన మల్టీపర్పస్ గొడన్లలో స్థానిక రైతులు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేలా వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ గుంటూరు జిల్లాకు ఒకటి కేటాయించినట్లుగా నాబార్డ్ డిడియం సంయుక్త కలెక్టర్‌కు తెలియజేయగా , ఎక్కువ ఎఫ్‌పిఓలు మంజూరు అయ్యేలా చూడాలని నాబార్డ్ వారికి సూచించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా అందించిన రుణాలను , ఓవర్ డ్యూస్ కు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని రికవరీ లు చేయాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ వివిధ మండలాల్లో మహిళా పాడి సహకార సంఘం ఏర్పాటు కోసం 15 గ్రామాలను గుర్తించిందని , జాయింట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో 101 ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు పనిచేస్తున్నాయని సంయుక్త కలెక్టర్ కు పశు సంవర్ధక శాఖ జె.డి నరసింహారావు తెలియజేశారు. జిల్లాలో ఆరు ఎఫ్ ఎఫ్‌పిఓ పొలకంపాడు, చేబ్రోలు, గుంటూరు, దుగ్గిరాల, పొన్నూరు, కటేవరంలకు ఎన్ సిడిసి నుండి నిర్వహణ ఖర్చు ఐదు లక్షల రూపాయలు అందించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని జిల్లా మత్స్య శాఖాధికారి తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, జిల్లా పంచాయితీ అధికారి నాగసాయి కుమార్, వ్యవసాయ శాఖ అధకారి ఎన్. వెంకటేశ్వర్లు, ఏ.డి ఉద్యాన శాఖ రవీంద్ర జీడీసీసీ బ్యాంకు సీఈఓ కృష్ణవేణి, పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మి, నాబార్డు డీడీఎం శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



గుంటూరు, మేజర్ న్యూస్ : సంక్షేమ అభివృద్ధి పథకాలు, స్వర్ణాంధ్ర 2047, వాట్సప్ గవర్నెన్స్, గ్రీవియెన్స్ రిడ్రసల్ విధానం, భూ సంబంధిత అంశాలు , సమ్మర్ కార్యాచరణ, పీ4, లా అండ్ ఆర్డర్ అత్యంత ప్రాధాన్యత కలిగిన కీలక రంగాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభించారు. మార్చి 25 మరియు 26 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు గుంటూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించడం ఇది మూడవ సారి. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా , వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు , ముఖ్య కార్యదర్శులు , కార్యదర్శులు , జిల్లా కలెక్టర్లు , ఎస్పీ లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో ప్రచార ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ( బుజ్జి )మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అన్నారు. కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ, రాయితీలు కల్పిస్తూ,సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుభారాలుమోపుతూ విద్య, వైద్యం,పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని అన్నారు.33 మంది విద్యార్థి యువజనుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమతో పాటు కేంద్ర ప్రభుత్వ బిఎస్ఎన్ఎల్ బొగ్గు గనులు,విమాన యానం రైల్వే ప్రభుత్వ రంగ సంస్థలన్నీల న్నిటిని ప్రైవేటుపరం చేయాలని,కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం మునిగి ఉన్నదని దుయ్యపట్టారు.కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.యావన్మంది ప్రజలు, రైతులు,కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు,జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటల కుమారి,దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు,ఆర్ మోజేష్ బాబు,ఆర్గల కృష్ణమూర్తి,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ దర్గాబాబు,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం కసరత్తు ..!

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తును మొదలుపెట్టారు. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ ఛైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మార్కెట్ కమిటీల నియామకాలకు సంబంధించిన ప్రక్రియ మొదలైంది. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటున్న అధిష్టానం రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీచేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసి లకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు సిద్ధమౌతున్నాయి. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల పదవులు దక్కనున్నాయి. రాష్ట్రం లో 222 మార్కెట్ కమిటీలు ఉండగా వీటన్నిటికీ ఛైర్మన్తో పాటు 15 మంది సభ్యులను ప్రభుత్వం నియమించనుంది. 50 శాతానికి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ బీసీలకు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో నామినేటెడ్ పదవులు ఎవరిని వరిస్తాయో, ఎవరిని నిరాశ పరుస్తాయో వేచి చూడాల్సిందే.

## మంగళగిరికి మణిహారం

(మొదటి పేజీ తరువాయి)

క్రమంలో ఈ ఆర్ఓబి ప్రాధాన్యత సంతరించుకో నుంది.

**కేంద్రం పచ్చ జెండా:**

2024 జూన్‌లో అధికారంలోకి వచ్చింది మొదలు పార్లమెంట్, రాష్ట్ర అభివృద్ధిపై అటు మంత్రి నారా లోకేష్, ఇటు పెమ్మసాని పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారు. కేంద్రం నుంచి సాధ్యమైనంత స్థాయిలో నిధుల సమీకరణ ను చేపడుతూ, అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే నంబారు మంగళగిరి ఎల్. సి (రైల్వే లెవెల్ క్రాసింగ్) నెంబర్ – 14 వద్ద ఆర్ఓబి మంజూరుకు ఇరువురు నాయకులు సంయుక్తంగా కలిసి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులను పరుగులు పెట్టించారు. అలాగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ సమస్యలను వివరిస్తూ ఆ ఆర్ఓబి కోసం అనేక సార్లు పెమ్మసానికి వివరించారు. దీంతో పెమ్మసాని చేసిన ప్రయత్నానికి గాను స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంగళగిరి – నిడమర్రు గ్రామాల మధ్య సుమారు ఒక కిలోమీటర్ పొడవు నిర్మాణ అంచనాతో, రూ 129.18 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరుసల ఆర్ఓబిని మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేర గత ఏడాది ఆగస్టులో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి గారికి పెమ్మసాని లేఖ రాశారు. అనంతరం అశ్విని వైష్ణవ్ గారితో పాటు సహాయ మంత్రి సోమన్న తో పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరిపిన పెమ్మసాని ఎట్టకేలకు ఆ ఆర్ఓబిని మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారు. అడ్డంకులను అధిగమిస్తూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎల్సి నెంబర్ 14 వద్ద ఆర్ఓబిని మంజూరు నేడు చేయించగలిగారు.

**ఉపయోగాలు :**

- గుంటూరు – విజయవాడ జాతీయ రహదారి నుంచి అమరావతి సచివాలయానికి చేరుకునేం దుకు ప్రస్తుతం తుళ్లూరు – మంగళగిరి రహదారి, కృష్ణానది కరకట్ట రోడ్డు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.
- తాజాగా మంజూరైన ఈఆర్ఓబి ఆయా ప్రాంతాలకు ప్రధాన రహదారి, రవాణా మార్గంగా అందుబాటులోకి రానుంది.
- గుంటూరు – విజయవాడ సెక్షన్ ఎల్ .సి నెంబర్ – 14 వద్ద రైల్వే గేటు వల్ల ఏర్పడే ట్రాఫిక్ ఇబ్బందులకు ఈ ఆర్ఓబి రాబోయే రోజుల్లో స్వస్తి పలకనుంది.
- రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ. 15 వేల కోట్లు మంజూరు చేసిన విషయం విదితమే.
- ఈ నిర్మాణాల నేపథ్యంలో రూపుదిద్దుకోనున్న నిర్మాణాల రీత్యా రవాణా మార్గాలకు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి కీలకం కానుంది.
- ఈ మార్గం గుండా పెదపరిమి, నీరుకొండ, నిడమర్రు, తాడికొండ గ్రామాలతో పాటు ఎస్.ఆర్.ఎం, విట్ యూనివర్సిటీలకు ప్రయాణించే వేలాదిమంది ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు కూడా సులభతరం కానుంది.

**రూ. 1263.79 కోట్లు తెచ్చిన పెమ్మసాని**

- కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొమ్మిది నెలల కాలంలోనే డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏకంగా రూ. 1263.79 కోట్లను రాష్ట్రానికి గుంటూరు, పార్లమెంటుకు కలిపి తీసుకురాగలి గారు. అందులో గుంటూరు పార్లమెంటుకు రూ 955.88 కోట్లను తేగలిగారు.
- కేంద్రం నుంచి మంజూరు చేయించిన ఆర్ఓబీలు రహదారుల నిర్మాణం నిమిత్తం రూ 635.88 కోట్లను పలు కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా పెమ్మసాని గుంటూరు పార్లమెంటు అభివృద్ధి నిమిత్తం సేకరించగలిగారు.
- అలాగే గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణ నిమిత్తం రూ. 400 కోట్లను ఇటీవలే 2025 – 26 రాష్ట్ర బడ్జెట్ ద్వారా పెమ్మసాని గారు కేటాయింప చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు.
- పార్లమెంటు పరిధిలో పెమ్మసాని నిన్నటి వరకు నాలుగు ఆర్ఓబీలను మంజూరు చేయించారు. అందులో శంకర్ విలాస్ ఆర్ఓబి, గడ్డిపాడు (ఇన్నర్ రింగ్ రోడ్డు) ఆర్ఓబి, పెదపలకలూరు – పేరేచర్ల ఆర్ఓబి, నందివెలుగు ఆర్ఓబి లకు నిధులను కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు.
- అయితే ఆ నాలుగు ఆర్వోబిల్లో 3 వంతెనలు టెండర్ దశలో ఉన్నాయి. మిగిలిన వంతెనతో పాటు ఎల్సీ నెంబర్ – 14 కూడా త్వరలో టెండర్లకు వెళ్లబోతుంది.
- అలాగే గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, ప్రత్తిపాడు లో నిర్మించబోతున్న వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి మరో రూ. 150 కోట్ల నిధులను కలిపితే దాదాపు రూ. 1,250 కోట్లకు పైగా నిధులను ఆయన సేకరించి రికార్డు నెలకొల్పుతున్నారు.

**ప్రత్యేక ధన్యవాదాలు :**

ఈ సందర్భంగా ఆర్ఓబి మంజూరుకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పెమ్మసాని ధన్యవాదాలు తెలిపారు.

## ఆస్తి పన్ను చెల్లింపులో వడ్డీలో రాయితీ

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- మొండి బకాయిలను వసూలు చేసేందుకు ఇదే మార్గం
- వడ్డీలో ఈ 50% రాయితీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో ఆస్తి పన్ను బకాయిదారులకు మున్సిపల్ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. ఆస్తి పన్నుపై వడ్డీలో రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరు వరకు పెండింగ్‌లో ఉన్న వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ మంగళవారం జీవో జారీ చేసింది. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పేరుకు పోయిన కోట్లాది రూపాయల ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం వడ్డీ రాయితీ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.

## సచివాలయంలో ప్రింటర్ ఏది?

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపాలిటీలో గల సచివాలయంలో గత 20 రోజుల నుంచి ప్రింటర్ లేదని తెలిసింది. ఇక్కడ ఉండాల్సిన ప్రింటర్‌ని రెవెన్యూ సిబ్బంది వారి అవసరాల కోసం తీసుకెళ్లినట్టు తెలిసింది. సచివాలయంలో ప్రింటర్ లేని కారణంగా సేవలు పొందటానికి వచ్చే ప్రజలకు రిసిప్ట్ ఇచ్చే పరిస్థితి లేదు. అప్రూవల్ అయిన తర్వాత సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

# తాగునీటి సమస్య లేకుండా చూడండి

## నరసరావుపేట మున్సిపల్ అధికారులు సమావేశంలో ఎమ్మెల్యే ఆదేశం





**నరసరావుపేట, మేజర్ న్యూస్:**


నరసరావుపేట పట్టణం మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని పలు అంశాలపై చర్చలు జరిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండకాలంలో మంచినీటి సమస్యలు రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని పట్టణంలో రోడ్లు మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని టిడ్కో గృహలను లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా కమిషనర్ జస్వంత్ రావు ఎంఈ,డిఈ,వాసిరెడ్డి రవీంద్ర గూడూరి శేఖర్ కొట్ట కిరణ్ కోవూరి బాబు సంబంధిత అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో మొబైల్స్ వ్యాపారి అదృశ్యం..?

▸▸రూ.8 కోట్ల మేర అప్పులు చేసిన వైనం ▸▸ ఆందోళన చెందుతున్న పెట్టుబడిదారులు ▸▸ఇప్పటికే ఐపీ పెట్టిన కొందరు బడా వ్యాపారులు

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**




పల్నాడు జిల్లా నరసరావుపేటలో మొబైల్స్ స్టోర్ అధినేత రవి అదృశ్యమైన సంఘటన కలకలం రేపుతోంది. ఆయన గత మూడు రోజులుగా మొబైల్ స్టోర్‌కి తాళం వేసి, ఫోన్సైతం స్విచ్ఛాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఆయనకు సుమారు రూ.8 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు సమాచారం. వ్యాపారం అభివృద్ధి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కుప్పలు తెప్పలుగా పెరగడం ఒక కారణం అయితే, తమ డబ్బులు తిరిగి చెల్లించాలని పెట్టుబడిదారులు నుంచి ఒత్తిళ్లు ఎక్కువైనట్లు తెలుస్తోంది. దీంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ముఖం చాటేసి ఉంటాడని భావిస్తున్నారు. రవి మొబైల్స్ అధినేత కనిపించడం లేదని తెలుసుకున్న బాధితులు కలవరపాటుకు గురవు తున్నారు. ఆయన అప్పులు పెద్ద మొత్తంలో బయటపడటంతో అందరూ తలలు పట్టుకుం టున్నారు. ఇప్పటికే నరసరావుపేటలో కొందరు బడా వ్యాపారులు ఐపీ పెట్టడంతో రవి మొబైల్స్ అధినేత కూడా ఆ కోవకి చెందిన వాడిగానే ప్రజలు పరిగణిస్తున్నారు. అదే విధంగా జరిగితే బాధితుల జేబులకు చిల్లు పడినట్లేనన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా, రవి మొబైల్స్ అధినేత అప్పులు బాధ తాళలేక ముఖం చాటేశాడా.. లేక ఇంకేమైనా వ్యక్తిగత కారణాలు ఉన్నాయనేది తెలియాల్సి ఉంది. ఆయన అజ్ఞాతవాసం వీడితేకానీ అన్ని ప్రశ్నలకు సమాధానం దొరకదు. అప్పటి వరకు వేచి చూడాల్సిందే.

## బొల్లాపల్లి మండలంలో మద్యం బెల్టు షాపులు తీసివేయాలని ప్రజా సంఘాల నాయకులు... - కలెక్టర్ ఆఫీస్ వద్ద నినాదాలు

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్**



బొల్లాపల్లి మండలంలో మంచి నీరు కరువైనా... మద్యానికి కరువు లేదం టున్న ప్రజా సంఘాల నాయ కులు మద్యం బెల్టు షాపులు తీసి వేసి నిర్వహు కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ సిఎం చంద్రబాబు ఆదేశాలు బేఖాతరు.! మండలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నామ మాత్రమేనా... యదేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నా అధికారులు మౌన మేళా అంటూ ప్రశ్నిస్తున్న ప్రజ సంఘాలు.! బొల్లాపల్లి మండలంలో మద్యం బెల్టు షాపులు తీసివేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని గిరిజన తండాల్లో మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశాలను ఎక్సైజ్ అధికారులు బేఖాతరు చేస్తున్నారన్నారు. మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు హెచ్చరించినా ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపుల నిర్వాహకులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మండలంలో మంచినీరు చిక్కుతుందో లేదో తెలియదు కానీ మద్యం ఎరులైపారుతుందని విమర్శించారు.

## అస్థి పన్ను చెల్లింపుకు - 60% వడ్డీ మినహాయింపు కమిషనర్ జస్వంత్ రావు

**నర్సాపేట, మేజర్ న్యూస్ :**

నరసరాపుపెట పురపాలక సంఘమునకు చెల్లించవలసిన ఆస్థిపన్నులు, ఖాళి స్థలం పన్నులు ప్రభుత్వం కల్పించిన 509 వడ్డి రాయితిని వినియోగించుకొనవలసినదిగా పుర ప్రజలను కోరడమైనది విధ్యా సంస్థలు/ కమర్షియల / రెసి డెన్సిషియల్, ఖాళి స్థలం అసెనమెంట్లపన్ను చెల్లింపు దారులు పాత బకాయిలు ప్రస్తత బకాయిలు ది.31-03-2025 లోపు ఏకమొత్తంలో చెల్లించి ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వం వారు కల్పించిన వడ్డీ రాయితీ పొందవలసిందిగా కోరడపైనది పురపాలక సంఘ కార్యాలయములో స్పెషల్ కల్పన కౌంటర్ల, వార్డలలోతిరిగి మొబైల్ వాహనము ద్వారా చెల్లింపు చేసుకొను కౌంటర్ల సెలవు దినములలో కూడా అందుబాటులో కలువనియు ఈ సరుపాయం ఈ ఆర్ధిక సంవత్సరములో ఇప్పడికే పన్ను బాకాయులు లే కుండ వడ్డీ కట్టిన వారందరికీ కూడ వర్తించును. సదరు వడ్డీలో 50%6 రాటోవు ఆర్ధిక సంవత్సర వన్నులకు జమకాబడునని తెలిదజేయడపైనది. కావున ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని నరసరావుపేట పురపాలక సంఘ ప్రజలు వినియోగించుకొని సకాలంలో ది.31-03-2025 లోగా పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించవలసినదిగా కొరడమైనది.

## బుధవారం క్రెడిట్ క్యాంప్

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు ఈనెల 26వ తేదీన బుధవారం జరుగుతుందని ఎంపీడీవో రామచంద్రరావు మంగళవారం తెలిపారు. కార్పొరేషన్ లోన్ లు, పిడుగురాళ్ల ఎం ఎస్ ఎం ఈ, క్రింద స్వయం ఉపాధిలో భాగంగా బీసీ, ఈ బీసీ,కాపు, జనరిక్ ఫార్మసీ లబ్ధిదారులకు 2204 -2025 వ సంవత్సరమునకు క్రెడిట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ అప్లికేషన్ తో పాటుగా రేషన్, ఆధార్, కులం, ఆదాయ పత్రాలు రెండు సెట్ల జిరాక్స్‌తో ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని ఎంపీడీవో రామచంద్రరావు తెలిపారు. అన్ని బ్యాంకుల శాఖా ధికారులు సెలక్షన్ కమిటీ సభ్యులతో ఈ క్రెడిట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.

– నర్సాపేట మేజర్ న్యూస్

## సత్తెనపల్లిలో న్యాయవాదులు విధుల బహిష్కరణ



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : హైదారాబాద్ లో న్యాయవాది ఇజ్రాయిల్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ జిల్లా ఫెడరేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అనంతరం తాలూకాలోని ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు వద్ద నిరసనలు తెలిపారు. న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని దస్తగిరి అనే కరెంట్ పని చేసే వ్యక్తి దారుణంగా హత్య చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా న్యాయవాద పరిరక్షణ చట్టం ను వెంటనే అమలు చేయాలన్నారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి గుజ్జర్లపూడి మార్క్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలో ఉన్న నాలుగు న్యాయస్థానలలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిట్టా విజయ భాస్కర రెడ్డి, దివ్వెల శ్రీనివాసరావు,జొన్నలగడ్డ విజయ్ కుమార్,బి.ఎల్.చిన్నయ్య,చిన్నం మణి బాబు,చావా బాబురావు,జూపల్లి శేషయ్య, రాజవరపు నరసింహారావు, బుతుకూరి రామిరెడ్డి,, బుర్రి సైదయ్య, తవ్వా హరినాథ్,షేక్ జానీ ఖాజావలి,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులకు ఘన సన్మానం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు ఆఫీసర్స్ క్లబ్‌లో మంగళవారం వివిధ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులకు క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. 85 సంవత్సరాల విభాగంలో దివాకరం జావలిన్ త్రో, డిస్క్ త్రో ,హేమర్ త్వరలో బంగారు పథకాలు సాధించారు. ఇటీవల అనంతపూర్, హైదరాబాదులో జరిగిన క్రీడలలో ఆయన ఈ ఘనతను సాధించారు. అదేవిధంగా 55 సంవత్సరాల విభాగంలో వెంకటరెడ్డి హై జంప్, హార్డిల్స్ ల లో రెండు బంగారు పథకాలను సాధించారు. అదేవిధంగా కొండయ్య 100, 200,400 మీటర్ల పరుగు పందాలలో బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను క్లబ్ సభ్యులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్, డాక్టర్ రామకృష్ణారెడ్డి గంగాధర్ ,శేఖర్ ,కమల్, దినేష్ నాయుడు, సూర్యనారాయణ రెడ్డి, దేవరాజ్ ,సాంబయ్య ,వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాత ధాన్యం కొనే నాధుడే లేడు

## - భారమవుతున్న వ్యవసాయం
## - రైతు సంఘం దృష్టికి రైతుల వెతలు



**తెనాలి, మేజర్ న్యూస్**

పాత ధాన్యం 500 బస్తాలు ఉన్నాయి అడిగే నాథుడు లేడు అని గనిపిశెట్టి పోతురాజు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొలక శివ సామిరెడ్డి వద్ద వాపోయారు. రైతు సంఘం బృందం మంగళవారం కొల్లిపర మండల పరిధిలోని అత్తోట గ్రామంలో పర్యటించారు. నిన్నటి వరకు 2200 ఈరోజు 200కే అడుగుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. కౌలు కార్డులు ఉన్నాగాని బ్యాంకులు యజమాని చెబితేనే రుణం మంజూరు చేస్తాము అని చెప్పటంతో కౌలు రైతులు రెండు రూపాయలు మూడు రూపాయలు వడ్డీలు తెచ్చి వ్యవసాయం చేస్తున్నా మని తెలిపారు. అత్తోట యాదవపాలెం కు జలజీవన్ మిషన్ మంజూరై రెండు సంవత్సరాల అయిందని యాదవపాలెం వచ్చే మెయిన్ పైప్ లైన్ పగిలిపోవటం వలన యాదవపాలెంకి నీళ్లు ఉండటం లేదని స్థానికులు తెలిపారు వేసవికాలంలో చేతిపంపులు కూడా ఆడటం లేదని తెలిపారు వెయ్యి జనాభా కలిగిన యాదవపాలెం మినీ వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ప్రభుత్వానికి తెలిపారు 60 ఇండ్లున్న జగనన్న కాలనీ అంతర్గత రోడ్లు లేకపోవడంతో వర్షం వస్తే మోకాలు లోతు నీళ్లు నిలబడుతున్నా యని దోమలతో అవస్థలు పడుతున్నామని ప్రభుత్వం స్పందించి అంతర్గత రోడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. 2200 అడిగిన జొన్నలు ధర ఈరోజు 2000 2000 150కి అడుగుతున్నారని రైతులు వాపోయారు.

# పిట్స్ కళాశాలలో ఘనంగా ఫేర్ వేల్ వేడుకలు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియ దర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఫేర్ వెల్ వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి విజయలక్ష్మి దుగ్గిరాల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, డాక్టర్ కె.మధుసూదన్ ప్రసాద్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లక్ష్మీనారాయణ, డాక్టర్. టి. రాఘవేంద్ర విష్ణు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం అక డమిక్ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థు లకు బహుమతులను రాజేంద్రప్రసాద్, రామారావు విజయలక్ష్మి,చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయ యువతి తాటి ఆదిలక్ష్మి హత్యని తీవ్రంగా ఖండిస్తున్నాం

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ముప్పన వెంకటేశ్వర్లు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

పట్టణంలో వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన యువతి తాటి ఆదిలక్ష్మి (30) హత్యని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ముప్పన వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మృతురాలు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం ముప్పన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల పట్టణం, లెనిన్ నగర్ నివాసి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన యువతీ తాటి ఆదిలక్ష్మిని ఏప్రిల్ 23 వ తేదీన అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో పథకం ప్రకారం హత్య చేసి క్వారీ గుంతలో దాచి పెట్టిన దుర్మార్గుడు అయిన వేముల ఏడుకొండలును కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. 5 సంవత్సరాలనుండి ఆదిలక్ష్మితో సహజీవనం చేస్తూ తన ఆర్థిక అవసరాలను తీర్చమనటమే నేరంగా భావించి హత్య చేసాడని, గతంలో తన భార్య, మరో ఇద్దరు మహిళలను హత్య చేసి నేరం నుండి తప్పించుకున్న దృర్మార్గుడని ఆరోపించారు. ఇతనితో పాటు ఈ హత్యకు సహకారం అందించిన వారిపై కూడా తగు చర్యలు తీసుకొని ఆదిలక్ష్మి కుటుంబానికి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని ముప్పన కోరారు. సంఘటన విషయం తెలుసుకున్న గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సోమవారం పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడటం



జరిగిందని ఆదిలక్ష్మి హత్యని చేధించి నిందితుల పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు డైరెక్టర్ ముప్పెన పేర్కొన్నారు. ఆదిలక్ష్మికి ఇద్దరు సంతానం కలరని సంఘటన పై వాల్మీకి బోయ సాధికార సమితి వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికీ అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మీనిగల అంజిబాబు, మల్లారవి, దగ్గు నాగేశ్వరావు, మల్లా ఏడుకొండలు, మల్లా శ్రీకాంత్, నల్లబోతుల నాగ, చొప్పరపు నాగరాజులు పాల్గొన్నారు.

# స్టేట్ ట్యాక్సెస్ (జిఎస్టీ) స్పెషల్ కమిషనర్గా నూతలపాటి సౌమ్య

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**

రాష్ట్ర జి. ఎస్.టి శాఖ ప్రత్యేక కమిషనర్ గా నూతలపాటి సౌమ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఉదయం స్టేట్ ట్యాక్సెస్ (జీఎస్టీ) చీఫ్ కమిషనర్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని కేంద్ర ఆర్థిక శాఖ నుండి వచ్చిన ఆదేశాల మేరకు సౌమ్య కేంద్ర సర్వీసు నుండి రాష్ట్ర సర్వీస్ కు డిప్యూటేషన్ ప్రాతిపదికన బదిలీ



అయ్యారు. గుంటూరులోని కస్టమ్స్, జి. ఎస్.టి అప్పీల్స్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ గా పనిచేస్తూ, ఈ నెల 12 న రిలీవ్ అయ్యి, అదే రోజున ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ చేసారు. కాగా సోమవారం ఆమెకు పోస్టింగ్ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ కు చెందిన సౌమ్య సీనియర్ అధికారి కావటంతో ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఎస్.టి శాఖ లో ప్రత్యేక కమిషనర్ హోదా కల్పించింది. ఆమె మూడేళ్ల పాటు స్టేట్ జి.ఎస్.టి శాఖలో పనిచేస్తారు.

# స్మశాన స్థలాన్ని పరిశీలించిన

## - మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్**

గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని రజక కాలనీ వద్ద ఉన్న మేర కుల సంఘ స్మశాన స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్,పట్టణ టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి, మేర సంఘం అధ్యక్షులు వెన్ను సాంబశివరావు, మేరకుల సంఘ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి శ్రీధర్ మాట్లాడుతూ స్మశాన స్థలంలో ఉన్న పిచ్చి చెట్లను తొలగించి, స్థలాన్ని చదును చేసి పైన మట్టిని తోలించి, ప్రహరీ గోడ, ఒక షెడ్డును నిర్మించి, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విషయమై మేరకుల సంఘ నాయకులు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు,మున్సిపల్ కమిషనర్ పి శ్రీధర్ కు, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 28 వ వార్డు టీడీపీ నాయకులు కొల్లి తిరుపతిరావు, టీడీపీ బీసీ సెల్ కార్య దర్శి, పట్టణ మేర సంఘ అధ్యక్షులు వెన్ను సాంబశివరావు, గంగవరపు బాలకృష్ణ, దీకొండ పెద లక్ష్మయ్య,అనంతుల భాస్కరరావు, వెన్ను అచ్చయ్య, దీకొండ వెంకటేష్, అనంతుల శ్రీనివాసరావు, వెన్ను శ్రీను పాల్గొన్నారు.

# వేసవి వస్తుంది..చెరువు నింపండి సారూ..

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్టణానికి పురాతన చెరువు ప్రధాన మంచినీటి వనరుగా ఉంది. పట్టణంలో సుమారు లక్ష పాతిక వేలు జనాభా ఉన్న ఈ చెరువు మూలంగా బోరుబావులలో నీరు సమృద్ధిగా లభ్యమవుతుంది.ఫిబ్రవరి నెల లోనే చెరువులో నీటి మట్టం అడగంటుకు పోయింది. దీంతో పట్టణం లోని కొన్ని వార్డులలో బోర్ల లో నీరు అడగంట టంతో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు.పట్టణ దాహార్తి తీర్చాలంటే ఈ చెరువును నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనిపట్టణ ప్రజలుమాట. ప్రతి ఏడా ది మార్చి నెలలోనే పట్టణంలోని బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో తాగునీటి ఎద్దడి తలెత్తుతుంది. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో పెట్టు కోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణానికి మంచినీటి సరఫరా చేసే గోవిందాపురం, పిడుగురాళ్ల ప్రధాన పైప్ లైన్ నెలలో ఇప్పటికే కనీసం రెండుసార్లు రిపేర్లకు వస్తుంది. దీంతో పట్టణ ప్రజలు ఎక్కువగా వాటర్ క్యాన్లు బోర్లపై ఆధారపడిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఏడది సమృద్ధిగా వర్షాలు పడటం తో సాగర్ జలాశయం పూర్తిగా నిండిపోయింది. గడచిన రెండు సంవత్సరాలుగా వరివేయని రైతాంగం పునాస, దాళ్వా పంటలు వేయటం జరిగింది. దీంతో రెండో పంటకు కూడ సమృద్ధిగా సాగునీరు వస్తుంది. పట్టణ శివారు భవాని నగర్ వద్ద ఉన్న చెరువుపూర్తిగా నీరు లేక అడుగంటి ఉంది. సాగర్ జలాలతో బుగ్గ వాగు చెరువును ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నీరంతా వృధాగా పిల్లేరు వాగుకు చేరుతుంది. రానున్న వేసవి దృష్ట్యా మునిసిపల్ అధికారులు



స్పందించి వృధాగా పోతున్న సాగర్ జలాలను చెరువుకు మళ్ళించి, చెరువు నింపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రొంపిచర్ల మండలం ఏడ్వార్డ్ పేటలో ఇఫ్తార్ విందు





**నర్సాపేట, మేజర్ న్యూస్ రూరల్ :**

ఈరోజు నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం ఏడ్వార్డ్ పేట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, యర్రయ్య ఏర్పాటు చేసిన పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం సోదరులందరికీ భోజ నాలు వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు అంకుటిత దీక్షతో రంజాన్ మాసం నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షను చేస్తారని, తమ కోరికలను నెరవేర్చాలని అల్లాను ప్రార్థిస్తూ ఐదు పూటలా నమాజ్ ప్రార్ధనలు చేస్తారని,శాంతి సామరస్యాలకు, సోదర భావానికి, త్యాగనిరతికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, ముస్లిం సోదరులందరూ శాంతి సౌభాగ్యా లతో వర్ధిల్లాలని, సోదర భావంతో మెలగాలని, నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రొంపిచర్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కురగంటి శ్రీనివాసరెడ్డి, పడాల శివారెడ్డి పచ్చవ రవీంద్ర బాబు, పొనుగోటి వెంక ట్రావు, పడాల హనీమిరెడ్డి మరియు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు సహకరిస్తున్న హిందూ ఫార్మసీ కళాశాల

### - కొత్తపేట పోలీస్ స్టేషన్ కు 16 సి సి కెమెరాలు వితరణ



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు కొత్తపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వీరయ్యకు 16 సి సి కెమెరాలను సంబంధిత ఉపకరణాలను అందచేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జూపూడి రంగరాజు మాట్లాడుతూ సమాజ సేవ కార్పొరేట్ సంస్థల బాధ్యతగా భావిస్తూ సివిల్, క్రిమినల్ కేసులు త్వరిత గతిన దర్యాప్తు చేయటానికి ఉపయోగ పడతాయని సి సి కెమెరాలను కొత్తపేట పోలీస్ స్టేషన్ కు అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరయ్య మాట్లాడుతూ నేరాల దర్యాప్తుకు, నియంత్రణకు ఈ కెమెరాలు ఉపయోగ పడతాయని తెలియ చేస్తూ హిందూ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు విచ్చేసిన కొత్తపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వీరయ్య ను , అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు , వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య డాక్టర్ ఎ. ప్రత్యూష వివిధ డిపార్టుమెంటు ల విభాగాధిపతులు, సచివాలయ మహిళా పోలీస్ లు ఎం.సునీత రాణి, కె.భవాని పాల్గొన్నారు.

# ఘనంగా ఐనవోలు ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

మండలంలోని ఐనవోలు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బి సి) లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సుధారాణి అధ్యక్షతన జరిగిన ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసరావు హాజరయ్యారు. పెద్దవరం పాఠశాల హెచ్ ఎం ఘంటా నాగేశ్వరరావు, సి ఆర్పి సుబ్రహ్మణ్యం, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తదితరులు సభలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని సుల్తానా పాఠశాల వార్షిక నివేదిక చదివారు. వక్తలు మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు విలువైన పాత్ర పోషించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులు పాఠశాలలో ఆడుతూ, పాడుతూ, ఆనందంగా విద్యను అభ్యసించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ వద్దు బ్రో మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం - సీఐ ఎంవి విజయ్ చరణ్




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

నరసరావుపేట పట్టణంలో మాదకద్రవ్యాల వినియోగం మరియు వ్యాపారాన్ని నిరోధించేందుకు పోలీస్ శాఖ నిశ్చయంగా చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా,ఏ ఎం రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, నరసరావుపేట స్ యూనిట్ సహకారంతో ఎన్ ఎస్ ఎస్ డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నరసరావుపేట పట్టణంలోని నాలుగు ముఖ్య కేంద్రాల్లో నిర్వహించబడింది: 1. పల్నాడు బస్టాండ్ సెంటర్2. మోర్ సెంటర్3. రిక్షా సెంటర్4. ఆర్టీసీ బస్టాండ్ సెంటంఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ అధికారులు కలిసి రోడ్డు నాటకాలు, ర్యాలీలు, స్పెషల్ క్యాంపెయిన్‌లు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, కుటుంబపరంగా ఎలాంటి సమస్యలు ఎదురవుతాయో ప్రజలకు వివరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. చరణ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నరసరావుపేట 1 టౌన్ పాల్గొని, మాట్లాడుతూ "మాదకద్రవ్యాల వినియోగం అనేది యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రధాన సమస్య. పోలీస్ శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటుంది. న్యాయపరంగా మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం, సరఫరా పై చట్టపరమైన గట్టి చర్యలు ఉంటాయి" అని ప్రజలకు హెచ్చరించారు. పోలీస్ శాఖ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అవగాహన కార్యక్రమాలతో పాటు, ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగంలో పాలుపంచుకున్నట్లు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి. చరణ్ స్పష్టం చేశారు. పోలీస్ శాఖకు 100 నంబర్, & 1973 ద్వారా లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించవచ్చు. పోలీసులు, విద్యార్థులు, స్థానికులు కలసి "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని నమ్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని, మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో మీ భవిష్యత్తును రక్షించుకోండి!"




# బెదిరించొద్దు.. బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దు

### - మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్

### - హిజ్రాలకు కౌన్సిలింగ్.

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్ మంగళవారం రాత్రి రత్నాల చెరువు వద్ద హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై తిరిగే జనాన్ని ఆపి డబ్బులు ఇవ్వాలని బెదిరించటం వంటివి చేయవద్దని తెలిపారు. శుభ కార్యాలు జరిగే ప్రాంతాలకు, దుకాణాల ప్రారంభోత్సవాల వద్దకు వెళ్లి బెదిరించి డబ్బులు డిమాండ్ చేయొద్దని అన్నారు. ఇష్ట పూర్వకంగా ఇస్తే తీసుకోవాలని డిమాండ్ చేసి ప్రజల్ని ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పన్ను చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- సెలవు దినములోనూ పన్నులు చెల్లించుకొనబడును.

- పిడుగురాళ్ల,పురపాలక సంఘం కమీషనర్ శ్రీధర్



**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్:**

5 పట్టణంలో నగరపురపాలక సంఘం పరిధిలో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధసంవత్స రానికి జూన్ నెలఖారులోపు , రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించనియెడల 2% వడ్డీతో కలిపి చెల్లించ వలసి ఉంటుంది.

అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలకసంఘంలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తిపన్ను , ఖాళీ స్థలాల పన్ను బకాయిలను 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట ్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.46 తేదీ: 25.03.2025 లో ఉత్తర్వులు జారీ చేసింది. అట్టి ఆదేశాల ప్రకారం ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను, 50% వడ్డీతో 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్ప టికే పన్ను బకాయిలు లేకు ండా వడ్డీ కట్టిన వారందరికీ కూడా వర్తించును, సదరు వడ్డీలో 50% రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడును. కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని పిడుగురాళ్ళ పట్టణ ప్రజలు వినియోగపరుచుకోని మీ యొక్క ఆస్తి, ఖాళీ జాగా పన్ను బకాయిలని 50% వడ్డీతో ఒకే సారి తేది. 31.03.2025 లోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధిలో పాలు పంచుకోవాలిసిందిగా కోరుకున్నట్లు పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## వేసవి వస్తుంది..చెరువు నింపండి సారూ..

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

పిడుగురాళ్ల పట్టణానికి పురాతన చెరువు ప్రధాన మంచినీటి వనరుగా ఉంది. పట్టణంలో సుమారు లక్ష పాతిక వేలు జనాభా ఉన్న ఈ చెరువు మూలంగా బోరుబావులలో నీరు సమృద్ధిగా లభ్యమవుతుంది. ఫిబ్రవరి నెల లోనే చెరువులో నీటి మట్టం అడగంటుకు పోయింది. దీంతో పట్టణం లోని కొన్ని వార్డులలో బోర్ల లో నీరు అడగంట టంతో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. పట్టణ దాహార్తి తీర్చాలంటే ఈ చెరువును నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనిపట్టణ ప్రజలుమాట. ప్రతి ఏడా ది మార్చి నెలలోనే పట్టణంలోని బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో తాగునీటి ఎద్దడి తలెత్తుతుంది. గత ఏడాది అనుభవాన్ని దృష్టిలో పెట్టు కోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణానికి మంచినీటి సరఫరా చేసే గోవిందాపురం, పిడుగురాళ్ల ప్రధాన పైప్ లైన్ నెలలో ఇప్పటికే కనీసం రెండుసార్లు రిపేర్లకు వస్తుంది. దీంతో పట్టణ ప్రజలు ఎక్కువగా వాటర్ క్యాన్లు బోర్లపై ఆధారపడిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ఏడది సమృద్ధిగా వర్షాలు పడటం తో సాగర్ జలాశయం పూర్తిగా నిండిపోయింది. గడచిన రెండు సంవత్సరాలుగా వరివేయని రైతాంగం పునాస, దాళ్వా పంటలు వేయటం జరిగింది. దీంతో రెండో పంటకు కూడ సమృద్ధిగా సాగునీరు వస్తుంది. పట్టణ శివారు భవాని నగర్ వద్ద ఉన్న చెరువుపూర్తిగా నీరు లేక అడుగంటి ఉంది. సాగర్ జలాలతో బుగ్గ వాగు చెరువును ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నీరంతా వృధాగా పిల్లేరు వాగుకు చేరుతుంది. రానున్న వేసవి దృష్ట్యా మునిసిపల్ అధికారులు స్పందించి వృధాగా పోతున్న సాగర్ జలాలను చెరువుకు మళ్ళించి, చెరువు నింపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## కుటుంబ సాధికార సారథుల ఏర్పాటు వేగంగా పూర్తి కావాలి : చీఫ్ విప్ జీవీ






**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గం లోని కుటుంబ సాధికార సారథుల ఎంపికపై నాయకులకు చీఫ్ విప్ జీవీ దిశానిర్దేశం కుటుంబ సాధికార సారథుల ఏర్పాటును వేగంగా పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు స్పష్టం చేశారు ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఆ మేరకు పార్టీ నాయకులు, శ్రేణు లంతా కుటుంబ సాధికార సారథుల కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులకు అదే గీటురాయిగా ఉంటుందని గుర్తించి ప్రాధన్యాతాంశంగా సమష్టిగా పనిచేయాలని సూచించారు. మంగళవారం ఈమేరకు వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల నాయుకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక పై ప్రతిఒక్కరికి ఏ పదవికైనా కేఎస్ఎస్‌లో నమోదై ఉండడం తప్పనిసరి అని, కేఎస్ఎస్‌లుగా నియామకం పొందేవారు తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది ఉండాలన్నారు. ఈ కొత్త వ్యవస్థలో ప్రతి 60 ఓటర్లకు సాధికార సారథులు ఇన్‌ఛార్జులుగా ఉంటారని తెలిపారు. సాధికార సారథులుగా మహిళలకూ సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక పురుషుడు, ఒక మహిళ ఇన్‌ఛార్జులుగా ఉండాలని అన్నారు. ఈ జాబితాలు పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందని అన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో మక్కెన మల్లికార్జున రావు, క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ యూనిట్ నాయకులు పాల్గొన్నారు

## మాతా శిశు మరణాల్ని సున్నా శాతానికి చేర్చడమే లక్ష్యం కావాలి: జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గస్థాయి వైద్య ఆరోగ్య శాఖపై చీఫ్ విప్ జీవీ సమీక్ష వినుకొండ నియోజకవర్గంలో మాతా శిశు మరణాలు సున్నా స్థాయికి చేర్చడమే అందరి లక్ష్యం కావాలన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఆ దిశగా నియోజకవర్గంలో ఎక్కడా ఒక్కటి కూడా మాతాశిశు మరణాలు నమోదు కావడానికి వీల్లేదని, ఆ మేరకు వైద్యారోగ్యశాఖ సిబ్బంది పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ లక్ష్యం చేరుకునే దిశగా స్థానిక ప్రభుత్వ వైద్యులంతా హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని, ఆస్పత్రుల విధుల్లో సమయపాలన పాటించాలని, కాన్పులన్నీ ఆస్పత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇంటి వద్ద ప్రసవం జరిగిందని తెలిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అధికా రులకు స్పష్టం చేశారాయన. వినుకొండ నియోజకవర్గస్థాయి వైద్య ఆరోగ్య శాఖపై మంగళవారం వినుకొండలోని తన కార్యాలయంలో ఈ మేరకు అధికారు లతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అన్నింటిలో యాంటీ



ర్యాబిస్ టీకాలు, యాంటీ వీనమ్ ఇంజెక్షన్లు ఉండి తీరాలన్నారు. సీహెచ్‌సీలతో గుండెపోటు సమయంలో ఇచ్చే రూ.40 వేల విలువైన ఇంజెక్షన్లు కూడా ఉండాలని దిశానిర్దేశం చేశారు. హెచ్‌డీఎస్ నిధులు కూడా సక్రమంగా ఖర్చు చేయాలన్నారు. ఆ విభాగం సిబ్బంది కూడా హెచ్‌డీఎస్ ప్రధాన కేంద్రంలోనే ఉండి సీజనల్ వ్యాధుల పట్ల



అప్రమత్తంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎంహెచ్ఓ రవికుమార్, వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ హేమలత, 5 మండలాల వైద్య అధికారులు పాల్గొన్నారు.

## నీట్ 4.0తో ప్రెప్ ఇన్‌స్టా భాగస్వామ్యం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రముఖ ప్లేస్‌మెంట్ సన్నాహక వేదిక ప్రెప్ఇన్‌స్టా ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) 4.0 నేషనల్ ఎడ్యుకేషనల్ అలయన్స్ ఫర్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగమైందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ విద్యార్థులను పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతో కూడిన అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తుందన్నారు. దేశంలో సాంకేతిక విద్యను మార్చే ప్రెప్ఇన్‌స్టా కోర్సులు ఇప్పుడు నీట్ 4.0 పోర్టల్ ద్వారా పొందవచ్చున్నారు. 2019లో స్థాపించిన ప్రెప్ఇన్‌స్టా జనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. బిగ్ 4, ఫాంగ్ సహా అగ్రశ్రేణి ప్రపంచ కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందడంలో విద్యార్థులకు ఈ కార్యక్రమాలు సాయపడతాయన్నారు. అంతే కాదు ప్రతి విద్యార్థి ప్లేస్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ట్రాక్ చేసేందుకు, వారి పనితీరు పర్యవేక్షించడానికి, అనుకూలమైన అసెస్‌మెంట్స్ నిర్వహించడానికి SaaSటూల్‌తో కాలేజీ మేనేజ్‌మెంట్‌కు ప్రెప్ఇన్‌స్టా సాయపడుతుందన్నారు. ప్రెప్ఇన్‌స్టా సహ-వ్యవస్థాపకుడు మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, ఏఐసీటిఈ, నీట్ కార్యక్రమంతో భాగస్వామ్యం భారతదేశంలో సాంకేతిక విద్య భవిష్యత్‌ను మార్చే దిశగా ఒక అడుగు వేసిందిన్నారు. కెరీర్‌కు కావాల్సిన నైపుణ్యాలకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేసి వేగంగా ఎదుగుతున్న ఉద్యోగ మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు వచ్చేలా చూడటం మా వచ్చే ఆర్థిక సంవత్సంరలో తన నెట్‌వర్క్‌ను 250 కాలేజీలకు విస్తరించాలన్నది ధ్యేయంగా పెట్టుకుందన్నారు. 2019లో విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నీట్ కార్యక్రమం, విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా అణిచివేతకు గురయ్యే నేపథ్యం కలిగిన వారికి సాంకేతిక విద్యా పరిష్కారాలు చూపి వారి ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.

# జగన్ పైశాచిక పాలనలో ఉరికొయ్యలపై వేలాడిన రైతన్న

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఇన్‌పుట్ సబ్సీడీ కింద చెల్లించింది రూ.2వేల కోట్లు
- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

పీడ కలలాంటి పాలనందించి "వైనాట్ 175" అంటూ ప్రగల్భాలకు పోయి 11 సీట్లతో చెంపదెబ్బలు కొట్టించుకున్నప్పటికీ జగన్ రెడ్డి తీరులో ఏమాత్రం మార్పురాలేదని, మరో మూడేళ్లలో తాము అధికారంలోకి వచ్చేస్తున్నామంటూ పగటి కలలు కంటూ ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఓటమికి ప్రజలే కారణమని నిందిస్తూ తమకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నాడని ఒక్కొక్కరుగా బై్బై జగన్ అంటూ పార్టీని వీడుతున్నప్పటికీ జగన్‌రెడ్డి ప్రదర్శిస్తున్న మేకపోతు గాంభీర్యాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. దారుణ ఓటమి తరువాత నానా తిప్పలు పడి ప్రజా సమస్యలంటూ రోడ్డు మీదకు వస్తున్న జగన్‌ను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఇప్పటివరకు వైసీపీ చేసిన రెండు ధర్నాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. పది నెలల కూటమి ప్రభుత్వాన్ని ఎలా పడగొట్టాలా అని సాధన చేసి మరీ జనంలోకి వస్తున్న జగన్‌కు... జనం తగిన విధంగా గుణపాఠం చెబుతున్నారని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు సోమవారం పులివెందుల నియోజకవర్గంలో పర్యటించిన జగన్‌కు అక్కడున్న స్థానిక ప్రజల నుంచి ఊహించని పరిణామం ఎదురైంది. ఇన్‌పుట్ సబ్సిడీ పెంచాలని డిమాండ్ చేసిన జగన్‌కు అక్కడున్న అధికారులు, ప్రజలు షాకిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికే ఇన్‌పుట్ సబ్సిడీ పెంచిందన్న అధికారుల వ్యాఖ్యలతో అవాక్కైన జగన్... సరే.. సరే అంటూ ముందుకు వెళ్లి మరో మహిళా రైతును పలకరించే ప్రయత్నం చేశారు... ఆమె కూడా ఇన్‌పుట్ సబ్సిడీ అందుతుందని చెప్పడంతో అక్కడ నుంచి జగన్ చల్లగా జారుకున్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగంపై కనీస కనికరం చూపలేని కఠినాత్ముడు జగన్‌రెడ్డి. అతగాడు చేసిన పాపాల వల్ల రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. జగన్‌రెడ్డి హయాంలో 3,000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కౌలు రైతు ఆత్మహత్యల్లో వైసీపీ పాలనలో దేశంలోనే రాష్ట్రం 2 స్థానంలో నిలవడం నిజం కాదా? నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 2019లో 1918 మంది రైతులు, 2020లో 889 మంది రైతులు ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇది అధికారిక లెక్కలు మాత్రమే. కానీ దాదాపు 4500 మందికి పై చిలుకు ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయని అంచనా. ఆత్మహత్య చేసుకున్న రైతులకు, కౌలు రైతులకు రూ.7లక్షలు నష్ట పరిహారం ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకున్న జగన్‌రెడ్డి... తన హయాంలో ఎంత మందికి పరిహారం ఇచ్చారో లెక్కలు తీస్తే ఆ బండారం కూడా బయటపడుతుంది. గత వైసీపీ పాలనలో పదిసార్లు వివిధ రకాల ప్రకృతి విపత్తులు రాష్ట్రాన్ని ముంచెత్తాయి. దాదాపు 60 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిని రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లింది. 2020లో వచ్చిన నివర్ తుఫాన్ వల్ల 17.3 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 2020 ఆగస్ట్ నుంచి అక్టోబర్ మధ్యలో వచ్చిన వరదల వల్ల 19.8లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం, 2021లో గులాబ్ తుఫాన్ వల్ల, ఇతర వర్షాలతో 3లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగి రైతులకు దాదాపు రూ.2వేలకోట్ల నష్టం వాటిల్లింది. 2021 నవంబర్లో కురిసిన భారీ వర్షాలతో దాదాపు 13.2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు



రూ.3,300 కోట్ల వరకు నష్టపోయారు. మిగ్ జాం తుఫాన్ వల్ల రాష్ట్రంలో 22 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని, సుమారు రూ.10 వేలకోట్ల నష్టం వాటిల్లింది. ఈ విధంగా జగన్ రెడ్డి పాలనలో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగి, రైతులకు రూ.30వేల కోట్లకు పై చిలుకు నష్టం వాటిల్లింది. ఇంతమొత్తంలో రైతులు నష్టపోయినా ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఇన్‌పుట్ సబ్సీడీ కింద చెల్లించింది రూ.2వేల కోట్లు మాత్రమే. కూటమి ప్రభుత్వం పంట వేసిన ప్రతి రైతుకు రూ.25,000 చొప్పున అందించింది. సజ్జలు, మినుములు, పెసలు, మొక్కజొన్న, రాగులు, కందులు, నువ్వులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకు, ఆముదం, జ్యూట్, కొర్రలు, సామలకు రూ.15 వేలు పరిహారం అందించింది. తమలపాకు తోటలకు హెక్టారుకు రూ.75 వేలు, అరటి, పసుపు, కంద, మిరప, జామ, నిమ్మ, మామిడి, కాఫీ, దానిమ్మ, యాపిల్ బేర్, సపోటా, జీడిమామిడి, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు హెక్టారుకు రూ.35 వేలు. కూరగాయలు, బొప్పాయి, టమాటా, పువ్వులు, ఉల్లిపాయలు, పుచ్చ తోటలు, నర్సరీలకు హెక్టారుకు రూ.25 వేలు చొప్పున, ఆయిల్‌పామ్, కొబ్బరిచెట్లు ఒక్కోదానికి రూ.1500 చొప్పున కూటమి ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతుకు వెన్నుదన్నుగా మేముంటాం అంటూ హామీ ఇచ్చి నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడు." అని మోహనకృష్ణ పేర్కొన్నారు. జగన్ పైశాచిక పాలనలో ఉరికొయ్యలపై వేలాడిన రైతన్నల ఊసురు ఊరికేపోదని హెచ్చరించారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాలోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.